# గాయం

–నిమ్మగడ్డ శివాజీ

**ఆరోజు ఆదివారం కావడంతో నేనూ, నా ఫ్రెండ్ భూపతి షికారుకు బయలుదేరాం. లుంబినిలో తిరిగి, టాంక్‌బండ్ మీద కాసేపు కూర్చుని ఇక ఇంటికి వెళదాం అని లేవబోతూ కనిపించిన దృశ్యం చూసి ఆగిపోయాను!**

అక్కడొక వ్యక్తి నేల మీద బంతిలా ఎగిరెగిరి పడుతున్నాడు. నేనిక ఆలోచించలేదు. పరుగు పరుగున వెళ్ళి అతణ్ణి పట్టుకున్నాను. కానీ అతణ్ణి ఆపటం నా వశం కాలేదు. బాధతో మెలికలు తిరుగుతున్నాడు. నాకు అర్థమైంది. అతనికి ఫిట్స్ వచ్చాయని!

"రేయ్ పతీ! చూస్తూ నిల్చుంటావేమిరా...? త్వరగా ఇటురా... ఇతణ్ణి పట్టుకో. నీ జేబులో తాళాల గుత్తి కానీ, రూపాయి బిళ్ళ కానీ ఉంటే అరచేతిలో పెట్టు..." అన్నాను ఆందోళనగా.

పతి నా వైపు జాలిగా చూసి "నా దగ్గర అలాంటి వేం లేవురా...!" అన్నాడు.

"ఖర్మ... నా దగ్గర కూడా అలాంటివి ఏం లేవు. నాకేం చెయ్యాలో తెలీలేదు. చేతిలోని వ్యక్తి ఎగిరెగిరి పడుతున్నాడు.

"సరే ముందు ఇటు వచ్చి ఇతణ్ణి గట్టిగా పట్టుకో..." అరిచాను. పతి అయిష్టంగానే వచ్చి అతణ్ణి పట్టుకున్నాడు.

అతని ప్రవర్తన చూసి నాకు ఆశ్చర్యం వేసింది. సాటి సమనిషి బాధతో మెలికలు తిరుగుతంటే తాపీగా వస్తాడేం... పతి? కానీ ఆశ్చర్యపడటానికి అది టైై కాకపోవడంతో దాన్ని అంతటితో వదిలేసి సిమెంటు చప్టా పగలి బయటికి వచ్చిన ఇనుప తీగను పట్టుకుని లాగాను. రాలేదు! ఇంకా గట్టిగా లాగాను. ఒక్క ఉదుటున ఊడింది. దానితో ఆ చువ్వ అరచేతి నుంచి మోచేతి వరకూ గీచుకు పోయింది. ఆలస్యం చెయ్యకుండా దాన్ని అతని చేతిలో పెట్టి గుప్పెట మూశాను.

ఇంతలో రోడ్డు మీద పోయే వాళ్ళంతా గుంపుగా చేరారు. వాళ్ళలో కొంత మంది నీళ్లు తెచ్చి అతని మీద పోశారు.

అరగంటలో కొద్దిగా తగ్గిందతనికి. లేచి కూర్చు న్నాడు. నన్ను చూసి నవ్వేడు. నాకు సంతృప్తి అనిపించింది. ఆ నవ్వు నేను ప్రసాదించింది అనే ఆనందం నన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. అతనొచ్చి "ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతలు" అని చెప్పి వెళ్లిపోయాడు.

చూస్తే పతి లేడక్కడ! ఎటు వెళ్లాడు వెధవ... సాటి మనిషికి సాయం చెయ్యాలనే ఇంగిత జ్ఞానం కూడా లేదు వెధవకి?

పక్కనే పచ్చిక మీద పడుకుని కన్పించాడు. నిజంగా నాకు మండింది...! కానీ ఇప్పుడతణ్ణి కదిలించడం వల్ల ప్రయోజనం లేదు.


ఎక్కువ మాట్లాడ దల్చుకోలేదు. "రారా పతీ... వెళ్దాం!" అని నడవ సాగాను. పతి నాతో పాటు కలిశాడు.



నా చేతిమంచీ కారుతున్న రక్తం అతని కంట పడింది. "రేయ్! ఏమిట్రా ఇది...?" కంగారుగా అన్నాడు నా చేతిని తన చేతిలోకి తీసుకుంటూ... నేను ఎర్దట్లో పడి గమినించ లేదు గానీ ఆ చువ్వ బాగానే గీచుకు పోయింది. రక్తం బొట్లు బొట్లుగా కారుతోంది. ఎర్ర స్కెచ్‌తో అరచేతి మంచీ మోచేయి వరకూ గీత గీచి నట్లు కనపడుతోంది.

"పదరా...! కట్టు కట్టించుకుందువుగానీ..." అన్నాడు.

"మనః స్ఫూర్తిగానే అంటున్నావా...?" కావాలనే అన్నానలా. దెబ్బ తిన్నట్లు చూశాడు. నవ్వేస్తూ అన్నాను. "ఈ దెబ్బను చూస్తే నాకు సంతృప్తిగా ఉందిరా! ఒక ప్రాణాన్ని చూసినంత!" ఒకసారి ఇలాగే బిర్లామందిర్‌కి వెళ్లి వెంకటేశ్వరుణ్ణి దర్శించు కుందాం రా..." అన్నాను. అతనేం మాట్లాడలేదు. బిరామందిర్ వైపు నడవ సాగాం.



క్యూలో నించుని దర్శనానికి వెళ్ళాం. కళ్లు మూసుకుని ప్రార్థించాను. "భగవంతుడా... ప్రాణం కావాలనుకుంటే వెంటనే తీసేయ్! కానీ అను క్షణం నరకం చూపిస్తూ మనిషిని కొంచెం కొంచెం చంపకు!" అని కళ్లు తెరిచి పక్కకు చూసి అదిరి పడ్డాను.

పతి జేబులోంచి రెండు రూపాయల కాయన్ తీసి హుండీలో వేస్తున్నాడు. ఇందాక తను అడిగి నప్పుడు లేదన్నాడు. ఆ తర్వాత అతను ఏం కొనటం కానీ, చిల్లర మార్చటం కానీ చెయ్యలేదు. అంటే... డబ్బు ఉంచుకుని లేదని...! ఛీ...! ఇలాంటి వారు ఈ ప్రపంచంలో ఉంటారా? అతను నా స్నేహితు డనుకోవడానికే నాకు అవమానం అనిపించింది.

నెగిటివ్ థింకింగ్‌లో ఉన్నప్పుడు ఎదుటివారు "రా అమ్మా!" అన్నా చుమ్మాలా వినిపిస్తుందని నాకు అప్పుడు తోచలేదు. ఈ కథ రాసేటప్పుడు అని పించింది. ఇప్పడతను ఏం చేస్తున్నా నాకు తప్పగా కనిపించసాగింది.

కోపంగా వెళ్లి మెట్ల మీద కూర్చున్నాను. పతి వచ్చి నా పక్కన కూర్చున్నా గమనించనట్లు సీరి యస్‌గా గాలిలోకి చూడసాగాను. నాకు తెలుసు. నేను నోరు తెరిస్తే మనసులోని మాట ఆగదని. పతే అన్నాడు...

"దేవుణ్ణి ఏం కోరుకున్నావ్? శ్రీ..." అని.

"మనుషుల్ని కాస్త మంచి వాళ్లుగా మార్చు స్వామీ? అని...నువ్వు... " కసిగా అన్నాను.

"నేను పెట్టబోయే బిజినెస్‌లో లక్షరూపాయాలు లాభం వస్తే ఇరవై వేలు హుండీలో వేస్తానని మొక్కు కున్నాను" చెప్పాడు.

"ఛీ... దుర్మార్గుడా... భగవంతుడి తోనే బేరాలాడతావా...!"

"కోరుకోగానే బిజినెస్‌లో సక్సెస్ అవుతావా?" అన్నాను.

"నా మీద నాకు నమ్మకం ఎక్కువ...." చెప్పాడు.

"నమ్మకాలు డబ్బుని సంపాదించి పెడ తాయా...?"

"నా నమ్మకం, నా కృషి మీద..." స్థిరంగా అన్నాడు.

"కష్టపడి పైకి రాలేక పోయిన వాళ్ళు చాలా మంది ఉన్నారు."

"నేను అలాంటి వారిని ఉదాహరణగా తీసు కోను...! కృషితో అంచెలంచెలుగా ఎదిగిన ఎందరో మహానుభావుల్ని ఆదర్శంగా తీసుకుంటాను" చెప్పాడు.

ఒక నిముషం ఆగి అన్నాను.

"రేయ్...పతీ! సంపాదించిందంతా చివరకు ఏం చేస్తావురా...?"

"అనుభవిస్తాను."


1999 నూతన సంవత్సర శుభాకాంక్షలతో **కొత్త మందులు**

**షుగర్ రక్తపోటు (B.P.) వ్యాధిగ్రస్తులకు శుభవార్త !**

ప్రతిరోజూ బెల్లము, పంచదార, తేనె అనుపానములతో మా మందులు వాడుతూ వ్యాధిని తగ్గించుట మా ప్రత్యేకత, వైద్య విధానంలో నూతన ప్రక్రియ, పత్యం లేదు (95%) లోగడ ఇటువంటి మూలికా వైద్యము మనకు లభించియుండలేదు.

స్పెషలిస్టు బి.పి. & షుగర్ 12 సం॥ల అనుభవము గల

**వాసు క్లినిక్** డాక్టరు డి. భాస్కరరావు A.G.A.C R.M.P. A.M.T.S.

వస్తు గుణదీపిక ఆధారంగా మంచి మూలికా వైద్యము, మంచి అనుభవము కలిగి మూలికా వైద్యముతో ఎన్ని సంవత్సరాల నుండి ఎటువంటి షుగరు, బి.పి. వ్యాధి అయినను నివారించును. ప్రతిరోజు బెల్లము, జిలేబి, పంచదార, బెల్లముతో, పరమాన్నము తినుచు, రక్తపరీక్ష చేయించుకోవచ్చు. షుగరు వలన పుండ్లు పడిన వారు ఇంగ్లీషు మందులు, షుగరు టాబ్లెట్లు, ఇన్సులిన్ ఇంజక్షన్స్ వాడనవసరం లేదు, మానివేసి మా మందులు వాడుతున్నారు. మా మందులతో స్త్రీ, పురుషులకు శక్తి కలిగించును. షుగరు, బి.పి. వలన పక్షవాతము, మూత్రపిండములు చెడిపోయిననూ, మూత్రనాళములో రాళ్ళు మా మందులతో బాగు అగును. మా మందులతో రియాక్షన్స్, ఎటువంటి కాంప్లికేషన్ గాని వుండవు. వ్యాధి ఉన్న వ్యక్తి స్వయముగా వచ్చి డాక్టరుగారిని సంప్రదించవలెను.

మా బ్రాంచీలు : అన్ని బ్రాంచీలలో డాక్టరుగారిని సంప్రదించు వేళలు ఉ. గం. 8-00 నుండి సా. గం. 7-00ల వరకు

ప్రతి సోమవారం : గుంటూరు బస్టాండ్ ఎదురుగా, హోటల్ సరోవర్, ఫోన్ : 221744, 220678, 222065

ప్రతి గురువారం : విజయవాడ - 2, మేనక లాడ్జి, బీసెంట్ రోడ్, పాత (L.I.C.) బిల్డింగ్ ప్రక్కన, ఫోన్ : 574117

ప్రతి శుక్రవారం : కాకినాడ, కల్పన థియేటర్ ఎదురుగా, ఉడిపి వీనస్ లాడ్జి, ఫోన్ : 375811 (5 Lines)

ప్రతి శనివారం : తాడేపల్లి గూడెం కన్యకా పరమేశ్వరీ సత్రము ప్రక్కన, న్యూ రామా గెస్ట్‌హౌస్‌లో (ఏలూరు రోడ్డు) ఫోన్ : 23361

ప్రతి ఆదివారం : జుజ్జూరు (ఇంటి వద్ద) పచ్చకామెర్లకు ఉచితంగా మందులు యివ్వబడును.

హెడ్ ఆఫీసు : జుజ్జూరు (కృష్ణాజిల్లా) వీరులపాడు మండలం 521181 (వయా కంచికచర్ల)

గమనిక : ఒకసారి డాక్టరుగారి పరీక్ష అయిన తర్వాత పోస్టు ద్వారా కూడా మందులు పంపబడును. మూత్రపరీక్ష, రక్తపరీక్ష కంప్యూటర్‌తో ఇక్కడే నిర్వహించబడును.

"మిగిలింది..."

"నేను అనుభవించడానికి కావలసినంతే సంపాదిస్తాను!"

"కానీ... కానీ అనుభవాలు శాశ్వతమా...?"

"పోనీ ఏది శాశ్వతమో నువ్వు చెప్పు"

"అనుబంధాలు, ఆత్మీయతలు."

"అవన్నీ డబ్బుతోనే వస్తాయి!"

"అంటే మనిద్దరి మధ్య స్నేహం కూడా డబ్బుతోనే వచ్చిందంటావా...?"

"నిజం చెప్పి స్నేహాన్ని కించపరచలేను!"

"పోనీ నీ తల్లి, తండ్రీ నీ కందించే ప్రేమలో కూడా ఫైనాన్షియల్ మేటర్ ఉందంటావా?" ఒక్కసారిగా అనేశాను. అన్న తరువాత తెలిసింది నేనెంత పొరబాటు చేశానో...!

"నాకు తల్లిదండ్రులు లేరు!"

నిజమే... పతికి నా అనేవారు ఎవరూ లేరు. అనాథ శరణాలయంలో పెరిగి ఎలాగో ఈ ఉద్యోగం సంపాదించాడు. ఇప్పుడో స్టేజిలో ఉన్నాడు. ఇంక డొంక తిరుగుడు అనవసరం.

"పతీ... ఈ వాదనలన్నీ వద్దు! నేనేం అడగబోతున్నావో నీకు తెలుసు! అలా ఎందుకు చేశావని అడగను. అలా ఎందుకు మారావని అడుగుతున్నాను?"

"శ్రీ... మానవ సంబంధాలన్నీ ఉల్లిపాయ లాంటివని యండమూరి ఎప్పుడో చెప్పాడ్రా! బంగారం



## సిగ్గుపడ్డ సల్మాన్

సల్మాన్ ఖాన్ తమ్ముడు అర్బాజ్ ఖాన్ మలైకా అనే అమ్మాయిని పెళ్లి చేసుకుని పియానో బార్‌లో పెద్ద పార్టీ ఇచ్చాడు. ఆ తరువాత నైనా గార్డెన్‌లో కేవలం ఆ కుటుంబం మాత్రమే డిన్నర్‌కి కూర్చుంటే సల్మాన్ ఒక్కడే జంట లేకుండా కనిపించాడు. విషయం కనుక్కుంటే పెళ్లికొచ్చిన సోమీ అలీ పెళ్లయిన వెంటనే లండన్ వెళ్ళేసిందట! ఏంటి మళ్లీ ఏమైనా గొడవలా? అని అడిగితే, అబ్బే అదేం లేదు. ఈ సంవత్సరంలో ముడేసేస్తానంటూ సిగ్గుపడ్డాడు సల్మాన్.

రంగులో ఉండే పొర ఉంటే ఉల్లిపాయ అందాగా, ఆకర్షణీయంగా ఉంటుంది. ఆ పొర లేకపోతే కన్నీరు వస్తుంది.

నేను నీ అంత సెన్సిటివ్‌గా పరోపకారంగా ఉండే వాణ్ణిరా... అనాథ నైనా అవసరం ఉన్నా అందరికీ పనులు చేసి పెట్టేవాణ్ణి. అలా అలా డిగ్రీ చేసి ఖాళీగా ఉన్న నాకు ఉద్యోగం కావాల్సి వచ్చింది.

అప్పుడు... అప్పుడొచ్చారా... ఈ ప్రపంచంలోకి. ఇదెంత క్రూరమైందో అప్పుడు తెలుసుకున్నా! ఆ రోజుల్లో జీతం వచ్చే ఉద్యోగం ఇప్పించడానికి వెయ్యి రూపాయలడిగాడొక వ్యక్తి.

నా పుస్తకాలూ, నా బట్టలూ సెకండ్ హ్యాండ్ రేటుకమ్మి వచ్చిన తొమ్మిది వందలూ అతనికిచ్చాను. విసిరి నా మొహాన కొట్టాడా డబ్బుని. ఎంత బతిమాలినా రేటు తగ్గించేది లేదు పొమ్మన్నాడు.

చివరికి... చివరికి... నేనేం చేశానో తెలుసా...? రక్తం... నా రక్తం అమ్మి డబ్బు తెచ్చిచ్చాను. అతను ఆ డబ్బు తీసుకుని "రేపురా" అన్నాడు.

అనుభవం లేని నేను అక్కడే తప్పటడుగు వేశాను. తర్వాతి రోజు వెళితే "డబ్బు లివ్వడిచ్చావ్?" అన్నాడు. బతిమాలాను, కాళ్లు పట్టుకున్నాను. ఏడ్చాను. లాభం లేకపోయింది...!

రక్తం తాగే రాక్షసులున్న సమాజం రా... ఇది! ఇతరుల్ని పట్టించుకోకుండా నా లాభం నేను చూసుకోవడం అప్పుడే నేర్చుకున్నాను. త్వరగా పైకి వచ్చాను" ఆగి మళ్లీ అన్నాడు "నేను ఇలా మారటం నా తప్పా... ?"

ఎవ్వరైనా సమస్యను ఆలోచించ వలసిన కొత్త కోణం నేర్చుకోవాలి అనుకుంటూ నా మనసు నిండా పతి మీద సానుభూతి అలుముకొంది.

అయినా చివరి అస్త్రంగా అన్నాను "ఎవరో ఒకరు అలా చేశారని మొత్తం సమాజాన్ని..." నా మాటల్ని మధ్యలోనే కట్ చేశాడు పతి.

"నీకో నిజం చెప్పనా శ్రీ... నా దగ్గర డబ్బు తీసుకుని మోసం చేసిన వ్యక్తే ఇందాక నువ్వు కాపాడిన వ్యక్తి...!"

క్షణ కాలం సిగ్గుపడ్డా. వెంటనే తేరుకుని అన్నాను "పతీ... నువ్వు పుడుతూనే డబ్బు, డబ్బు అంటూ పుట్టలేదు. చిన్న అనుభవంతో సమాజాన్ని తెలుసుకుని డబ్బుని సంపాదించటమే లక్ష్యంగా పెట్టుకున్నావ్ నీలాగే అతను కూడాఎన్నో అనుభవాల్తో రాటు తేలి ఉండవచ్చు."

తప్పు చేసిన వాడిని దండించడం కన్నా, అది ఎంత తప్పో చెప్పడం ద్వారా అతణ్ణి మార్చవచ్చు. శిక్షలు ఎప్పటికీ నేరాల్ని ఆపలేవు.

నిజానికి ఆ వ్యక్తిని నువ్వే కనుక కాపాడి ఉంటే, అతను తేరుకున్నాక నిన్ను అతడుగుర్తిస్తే అతన్లో కలిగే గిల్టీ ఫీలింగ్ మరోసారి అతణ్ణి ఆ తప్పు చేయించదు. రక్తం తాగిన వాడినైనా రక్షించాడే అన్న భావం అతణ్ణి జీవితాంతం సిన్సియర్‌గా



## మేఘనా కొఠారి వస్తానంటోంది

ఫిరోజ్ ఖాన్ కొడుకు అర్బాజ్ ఖాన్‌తో తీసిన 'ప్రేమ్ అగన్'లో హీరోయిన్‌గా నటించిన మేఘనా కొఠారి ఆ సినిమా సరిగా ఆడకపోవడంతో ఏం చేయాలో తోచక పిలిచిన ప్రతి నిర్మాతా, దర్శకుల దగ్గరికి వెళ్లి వస్తోంది. తనని సరిగా వాడుకుంటానంటే తెలుగు సినిమాలకి కూడా వస్తానంటోంది. రేటు దగ్గర కూడా పేచీ పెట్టనంటోంది.

ఉంచేది.

సమాజంలో కొంతమందినైనా మార్చాలనుకునే ఆశావాదిని రా నేను. నా వాదనలో లాజిక్కులు, లయలు ఉండవు. కేవలం నిజం, ఉంటుంది. నిజాయితీ ఉంటుంది!" అన్నాను.

పతి మాట్లాడ లేదు. ఇంటికి బయలు దేరాం. అతను మారాడు అనడానికి నిదర్శనం, రోడ్డు దాట లేక అవస్థ పడుతున్న ముసలి వాళ్లను రోడ్డు దాటించడం. అది అతను ఆవేశంతో తీసుకున్న నిర్ణయం కాదు. కట్టుబడి ఉండాలి అని అనుకున్న తర్వాత తీసుకున్న నిర్ణయం.

నా చేతికి గాయం ఇప్పటికిందా అపురూపంగా కనిపించింది.

ఆ తర్వాతి రోజు ఆఫీసుకి వెళ్లడానికి బస్సెక్కబోయి జారి బస్సు కింద పడి సరైన సమయంలో వైద్య సహాయం అందక పతి మరణించాడు.

అనాథ అయిన పతి శవాన్ని చూసి తన్నుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక భోరున ఏడ్చాను. దగ్గరుండి దహన సంస్కారాలు పూర్తి చేశాను.

నా చేతి గాయం మచ్చను మిగిల్చింది, హృదయానికి గాయం ఏర్పడింది.

మారాల్సింది "పతి" ఒక్కడూ కాదు! "ప్రతి" ఒక్కడూ...